## క్లుప్తంగా

### అన్ని రంగాల్లో రాణించాలి



**ధర్పల్లి:** కుమ్మరి కులస్తులు ఐక్యమత్యంతో ఉండి అన్ని రంగాల్లో రాణించాలని కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు రాజేశ్వర్ అన్నారు. మండలంలోని దుబ్బాకలో ఆదివారం మండల కుమ్మరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా తెలుగు మొదటి కవయిత్రి మొల్లామాంబ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు రాములు, గంగాధర్, లింగన్న, రంజిత్, గంగరాజన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### సమాచార కమిషనర్లను నియమించాలి

**జక్రాన్‌పల్లి:** తెలంగాణ సమాచార కమిషన్‌లో రెండేళ్లుగా ఖాళీగా ఉన్న సమాచార కమిషనర్లను వెంటనే నియమించాలని యూఎఫ్ఆర్టీఐ రాష్ట్ర కో కన్వీనర్ అంకం నరేశ్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కమిషన్‌లో కమిషనర్లు లేక అప్పీళ్లు, ఫిర్యాదులు పేరుకుపోతున్నాయని తెలిపారు. సహచట్టం పక్కాగా అమలు కావాలంటే సమాచార కమిషనర్లను నియమించాలని అన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా కమిషనర్ల నియామకం చేపట్టకపోవడం శోచనీయమన్నారు. ఉమ్మడి జిల్లా నుంచి సుమారు 1550 వరకు అప్పీళ్లు, ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 2005లో సమాచార హక్కు చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని పక్కాగా అమలు చేయాలని పేర్కొన్నారు.

### ప్రతి కూలీకి ఆసరా అందించాలి

**సిరికొండ:** ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఒక కుటుంబానికి కాకుండా కూలీ చేసుకొనే ప్రతి కార్మికుడికి ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల రామకృష్ణ ఆదివారం డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రైతు భరోసాను రూ. 12 వేలకు కుదించడం అన్యాయమన్నారు. రుణమాఫీని ఇంకా 15 లక్షల మందికి చేయకుండా కాలయాపన చేస్తోందని అన్నారు.

### బాపూజీ వచనాలయ ఆస్తులపై విచారణ చేపట్టాలి



**నిజామాబాద్ సిటీ:** జిల్లా కేంద్రంలోని బాపూజీ వచనాలయ ఆస్తులపై సమగ్ర విచారణ చేపట్టాలని బాపూజీ వచనాలయ పరిరక్షణ కమిటీ కన్వీనర్ కోనేరు సాయికుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వచనాలయంలో అవకతవకలు జరుగుతున్నాయని, అద్దెలు, ఇతర ఆస్తుల్లో లొసుగులున్నాయన్నారు. కార్యక్రమంలో బంగారు సాయిలు, భీమ్‌రావు గైక్వాడ్, రవి, సిద్ధం రాజేందర్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

### కొనసాగుతున్న సమ్మె



**డిచ్‌పల్లి:** హమాలీల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఓమయ్య పేర్కొన్నారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద హమాలీలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 5వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా హమాలీలు చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మోహన్, గౌస్, దిలీప్, జాకీర్, బాలాజీ, నాగనాథ్, మనోహర్, లక్ష్మణ్, సంజు తదితరులు పాల్గొన్నారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక



**సిరికొండ:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసే మేట్ల మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా కారల్‌మార్క్స్, ఉపాధ్యక్షుడిగా సంతోష్, సంయుక్త కార్యదర్శిగా రమేశ్, కార్యదర్శిగా రాజేందర్, క్యాషియర్‌గా ప్రదీప్‌కుమార్, సలహాదారులుగా విఠల్, గంగాధర్ ఎన్నికయ్యారు.

# మామూళ్ల మత్తులో..

- మండలంలోని వాగులను తవ్వేస్తున్న అక్రమార్కులు
- నిత్యం ట్రాక్టర్లతో అక్రమ రవాణా
- ప్రభుత్వ అనుమతుల చాటున యథేచ్ఛగా దోపిడీ
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం



లింగాపూర్ వాగులో ఇసుక తీస్తున్న కూలీలు



లింగాపూర్‌లో డంప్ చేసిన ఇసుక

**ఇందల్వాయి:** మండల ప్రజల అవసరాలకు ఉపయోగపడాల్సిన విలువైన సహజ వనరులు అక్రమార్కుల ద్వారా అసహజంగా తరలిపోతున్నాయి. అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రభుత్వానికి అపార నష్టం..**

అధికార యంత్రాంగం కళ్లుగప్పి అక్రమార్కులు సాగిస్తున్న ఇసుక దందా ఇప్పుడు మండలంలో చర్చనీయాంశంగా మారింది. గౌరారం, లింగాపూర్, ఎల్లారెడ్డిపల్లె, మల్లాపూర్, లోలం వాగుల నుంచే కాకుండా అటవీ ప్రాంతంలోని ఒర్రెల నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా రూ. లక్షలు విలువ చేసే ఇసుక అక్రమంగా తరలిపోతోంది. దీంతో ప్రజలకు ఇసుక లభ్యం కావడం లేదు. ఇసుక కావాలంటే అధిక ధరలకు కొనాల్సి వస్తోంది. అనుమతుల ద్వారా ప్రభుత్వ ఖజానాకు జమ కావాల్సిన డబ్బు అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తోంది. ఇష్టారీతిన వాగుల్లో తవ్వకాలు చేపట్టడం ద్వారా విలువైన భూగర్భ జలాలు అడుగంటి చివరి దశలో పంటలు ఎండిపోతున్నాయని వాగు పరివాహక ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు.

**అక్రమ రవాణా ఇలా..**

రాత్రి వేళల్లో వాగుల్లోకి కూలీలను పంపి ట్రాక్టర్ల ద్వారా పైకి తెచ్చిన ఇసుకను డంప్ చేసి జేసీబీల ద్వారా ఆ ఇసుకను టిప్పర్లలో లోడ్ చేసి యథేచ్ఛగా మండల కేంద్రం గుండా వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. డిమాండ్ ఎక్కువగా ఉంటే జేసీబీలనే వాగుల్లోకి దింపి ఇసుకను లోడ్ చేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ రూ. 4 వేలు, టిప్పర్ రూ. 12 వేలకు విక్రయిస్తూ రూ. లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు.

**అధికార పార్టీ నాయకుల అండదండలు..?**

అధికార పార్టీ నాయకులు కొందరు ఇసుక వ్యాపారంలోకి దిగినట్లు సమాచారం. ఇసుక మొరం అక్రమార్కులకు వీరు సహకరిస్తున్నట్లు భ విమర్శలు వినిపిస్తున్నాయి. రెవెన్యు, పోలీస్, అటవీ శాఖల అధికారులు వీరికి గౌరవ మర్యాదలతో పాటు అంతర్గతంగా మద్దతు తెలుపుతున్నట్లు ప్రజలు మండిపడుతున్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు సహజ వనరులను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని ముక్త కంఠంతో కోరుతున్నారు.

### అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి



మాది గౌరారం గ్రామం. వాగు పక్కనే మా పొలం ఉంది. నిత్యం రాత్రి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. తూతూ మంత్రపు చర్యలే తప్పా పూర్తిగా ఇసుక అక్రమ రవాణాను నిలువరించడం లేదు. వాగులు మొత్తం గుల్లబారి పోయాయి.

– సంబారు దత్తాద్రి, గౌరారం

### సమాచారం అందించాలి

ఇసుక, మొరం అక్రమ తవ్వకాల రవాణాపై సమాచారం అందిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తాం. సహజ వనరుల పరిరక్షణకు ప్రజలు సహకారం అందించాలి. ఇసుక, మొరం తవ్వకాలపై తప్పకుండా అనుమతులు పొందాలి.

– వెంకట్‌రావు, తహసీల్దార్, ఇందల్వాయి

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి



సిద్దిపేట సభలో మాట్లాడుతున్న కాసర్ల నరేశ్‌రావు

**నిజామాబాద్ రూరల్:** విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలని ఇందూరు జిల్లా బాల సాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ కాసర్ల నరేశ్ రావు పేర్కొన్నారు. సిద్దిపేటలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన పెందోట రాష్ట్రస్థాయి బాల సాహిత్య సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సాహిత్యానికి పెద్దపీట అయిన సిద్దిపేటలో బాల సాహిత్యం గొప్పగా పోషింపబడుతోందని అన్నారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థులు రచించిన 'బాల కవిత పుష్పాలు', 'బాల కవిత కుసుమాలు' అనే రెండు పుస్తకాలను డాక్టర్ కాసర్ల, అతిథులు ఆవిష్కరించారు. ఈ రెండు పుస్తకాలల్లో నిజామాబాద్ జిల్లా నుంచి గుండారం విద్యార్థులు రచించిన ఆరు కవితలు ఉండడం విశేషం. అనంతరం డాక్టర్ కాసర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పెందోట వెంకటేశ్వర్లు, కథ రచయిత అయిత చంద్రయ్య, పెద్ద వెళ్లి రాజమౌళి, అమ్మన చంద్రారెడ్డి, ఎర్రోజు వెంకటేశ్వర్లు, దుర్గం, ప్రవీణ్ కుమార్‌శర్మ, శారద, డాక్టర్ గంట్యాల, చింతల శ్రీనివాస్ గుప్తా, వసంత లక్ష్మణ్, రామగిరి సుజాత, రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



బోర్గాం(పి)లో చెక్కులు అందజేస్తున్న నాయకులు



వర్ధన్‌తండాలో చెక్కులు అందిస్తున్న నాయకులు

**మోపాల్/ సిరికొండ:** నగరశివారులోని బోర్గాం (పి)లో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సడక్ శేఖర్, చిలుక సాయిలు, సుభాష్, పసూల శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, యాదయ్య, అనిల్‌రెడ్డి, ఆకాశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సిరికొండ మండలంలోని వర్ధన్ తండాలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోజీరాం నాయక్ ఆదివారం అందజేశారు. నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం



పోటీలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

**నిజామాబాద్ నాగారం:** క్రీడలతో మానసిక ఒత్తిడి దూరమవుతుందని కెప్టెన్ బ్యాడ్మింటన్ హబ్ నిర్వాహకులు కిరణ్, సంతోష్ అన్నారు. ఆదివారం నగరంలోని కెప్టెన్ బ్యాడ్మింటన్ హబ్ ఆధ్వర్యంలో మెన్స్ డబుల్స్ ఉమ్మడి జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025 క్రీడా పోటీలు నిర్వహించారు. టోర్నమెంట్‌లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి 73 జట్లు పాల్గొన్నాయి. అనునిత్యం దైనందిన కార్యకలాపాల్లో నిమగ్నమై ఉండే వివిధ వర్గాల వారికి మానసికోల్లాసానికి అందించేందుకు క్రీడలు ఉపకరిస్తాయన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ట్రోఫీతో పాటు నగదు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో క్రీడల నిర్వహణ మల్లన్న, రాజు, శౌరబ్, విజయ్, శ్రీనివాస్, వంశీ పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో పలువురి చేరిక



**నిజామాబాద్ సిటీ:** బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి షబ్బీర్ అలీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, నరాల రత్నాకర్, ఈర్ల శేఖర్, సయ్యద్ రహీం పాల్గొన్నారు.

### కరపత్రాల ఆవిష్కరణ



**నిజామాబాద్ అర్బన్:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై ఈనెల 11న చేపట్టే మేధావుల సంఘీభావ సభ కరపత్రాలను ఆదివారం ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో మాదిగ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేశ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సురేశ్, నాంపల్లి, తెడ్డు గంగారాం, మహేశ్ కుమార్, రమేశ్, మారుతి, శ్రీనివాస్, కోటేశ్వరరావు, వినోద్ కుమార్, సిద్ధిరాములు, సహదేవ్, లక్ష్మణ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

### మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో జిల్లాకు పతకాలు



**నిజామాబాద్ నాగారం:** హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా నుంచి వెళ్లిన క్రీడాకారులు పతకాలు సాధించారు. ఇందులో మొదటి రెండు స్థానాల్లో నిలిచి ప్రతిభ కనబరిచిన వారిని కేరళ రాష్ట్రంలో నిర్వహించే జాతీయ టోర్నమెంట్‌కు పంపనున్నారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనునాయక్, కార్యదర్శి గోపిరెడ్డి క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

## నేరాల అదుపునకు ప్రజల సహకారం అవసరం



మాట్లాడుతున్న మోపాల్ ఎస్సై యాదగిరిగౌడ్



మాట్లాడుతున్న రూరల్ ఎస్సై ఆరిఫ్

**మోపాల్:** మండలంలో నేరాల అదుపునకు ప్రజలు సహకరించాలని, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై యాదగిరిగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని మంచిప్పలో గ్రామస్తులతో ఎస్సై సమావేశం నిర్వహించారు. ఒక్కో సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని, కెమెరాల ఏర్పాటుకు దుకాణదారులు, గ్రామ కమిటీ ముందుకు రావాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తూర్పు రాజేశ్, మోహన్‌రెడ్డి, సాయిరాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

**దొంగతనాల నివారణపై అవగాహన**

**నిజామాబాద్ రూరల్:** నగరంలోని మారుతినగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం దొంగతనాల నివారణపై స్థానికులకు రూరల్ ఎస్సై మహ్మద్ ఆరిఫ్ అవగాహన కల్పించారు. దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కాలనీవాసులకు వివరించారు. అపరిచిత వ్యక్తుల నుంచి జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## రెజ్లర్ షేక్ నేహకు ఎమ్మెల్యే అభినందన



షేక్ నేహను అభినందిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**మోపాల్:** మండలంలోని మంచిప్పకు చెందిన రెజ్లర్ షేక్ నేహను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదివారం క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని సేలం జిల్లాలో నిర్వహించి సౌతిండియా సీనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో 76 కిలోల విభాగంలో షేక్ నేహ బంగారు పతకం సాధించడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, తూర్పు రాజేశ్, నాయకులు భాస్కర్, నేహ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేను కలిసిన తండావాసులు**

**సిరికొండ:** మండలంలోని గడ్కోల్ జీపీ పరిధిలోని పూసల తండావాసులు ఎమ్మెల్యే భూపతిరెడ్డిని ఆదివారం కలిశారు. తండాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, తండావాసులు మోహన్, డాక్యా, లింబ్యా, కిషన్, ప్రకాశ్, సోమ్లా, రూప్లా, బాబ్యా తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న ఉద్యోగులు

**నిజామాబాద్ అర్బన్:** తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె ఆదివారం 30వ రోజుకు చేరింది. ధర్నా చౌక్‌లో నిరసన చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు. సమ్మెకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ డీఎస్పీ మదరం గంగాధర్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గంగామణి, ప్రసాద్, బాబు, ప్రభాకర్, రాణి, కవిత, సత్యనారాయణ, సామ్యూల్, గంగాధర్, రాజు, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు

**రూరల్ ఎమ్మెల్యేను కలిసిన ఉద్యోగులు**

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై స్పందించాలని ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని ఆదివారం కలిసి కోరారు. ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ఫోన్ చేసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు ఉద్యోగులు తెలిపారు.

### రూ.15వేల రైతు భరోసా ఇవ్వాలి

**నిజామాబాద్ సిటీ:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రైతాంగానికి రూ.15వేల రైతు భరోసా ఇవ్వాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ఆదివారం డిమాండ్ చేశారు. లఘుచర్ల రైతులకు బేడీలు వేసి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందన్నారు. రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 80,000 | వెండి(కిలో) | 92,500 |
| 22 క్యారెట్స్ | 73,815 | – నిజామాబాద్ బిజినెస్ | |

### మాంసం ధరలు

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్సిడ్ | 160 |
| | | లైవ్ | 120 |
| స్కిన్‌లెస్ | 200 | మటన్ | 800 |

### కూరగాయల ధరలు(రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 6 | 12 | గాజరుగడ్డ | 40 | 60 |
| బెండకాయ | 30 | 50 | పచ్చిమిర్చి | 50 | 80 |
| బీరకాయ | 40 | 60 | దోసకాయ | 20 | 40 |
| దొండకాయ | 30 | 50 | ఆలుగడ్డ | 40 | 60 |
| బీర్నీసుకాయ | 40 | 60 | గోబిగడ్డ | 20 | 40 |
| కాకరకాయ | 30 | 50 | గోబిపువ్వు | 20 | 40 |
| వంకాయ | 20 | 40 | బీట్‌రూట్ | 30 | 50 |
| పాలకూర | 15 | 30 | కరివేపాకు | 50 | 70 |
| మెంతికూర | 20 | 40 | చామగడ్డ | 30 | 50 |
| కొత్తిమీర | 20 | 40 | గోరుచిక్కుడు | 30 | 50 |
| పుదీనా | 50 | 80 | చిక్కుడుకాయ | 40 | 60 |
| క్యాప్సికం | 40 | 60 | | | |

– సుభాష్‌నగర్

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | మార్క్స్(తెలుగు)-10.25,1.20, 10.30<br>మార్కో(తెలుగు)-4.15<br>పుష్ప-2(తెలుగు)-7.00 |
| స్క్రీన్-2 | ముఫాసా(తెలుగు)3డీ-1.20<br>పుష్ప-2(తెలుగు)-3.50<br>మార్కో(తెలుగు)-7.45,10.35 |
| స్క్రీన్-3 | ముఫాసా(తెలుగు)3డీ-10.50, 5.05,7.30<br>పుష్ప-2(తెలుగు)-1.10, 9.55 |

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

| | |
|---|---|
| స్క్రీన్-1 | పుష్ప-2(తెలుగు)-10.20,2.45<br>మార్కో(తెలుగు)-7.10<br>ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15 |
| స్క్రీన్-2 | ముఫాసా(3డీ తెలుగు)-11.00,1.50, 4.40,7.30<br>పుష్ప-2 (హిందీ)- 10.20 |
| స్క్రీన్-3 | మార్కో(తెలుగు)- 11.05<br>పుష్ప-2(హిందీ)-2.10<br>పుష్ప-2(తెలుగు)-6.15<br>బేబీజాన్(హిందీ)-10.40 |
| స్క్రీన్ -4 | క్రావెన్ ది హంటర్(తెలుగు)- 11.00,7.55<br>క్రావెన్ ది హంటర్(ఇంగ్లీష్)-5.00<br>మార్కో(తెలుగు)-1.55, 10.50 |
| లలితామహల్ | యుఐ(తెలుగు)-11.15, 2.15<br>విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15 |
| దేవి | ముఫాసా(2డీ తెలుగు) |
| నటరాజ్ | మ్యాక్స్(తెలుగు)-2.00,9.00<br>క్రావెన్ ది హంటర్- 11.00,6.00 |
| విజయ్ | పుష్ప-2 (తెలుగు) |

## సంక్షిప్తం

### 11న గౌరైపాటి సంస్మరణ సభ



**నిజామాబాద్ సిటీ:** ప్రముఖ మానవ హక్కుల ఉద్యమ నేత, ప్రజాసంఘాల నాయకుడు, దివంగత ప్రముఖ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభను ఈనెల 11న ఎల్లమ్మగుట్టలో నిర్వహించనున్నట్లు పీడీఎస్‌యూ నేత రాజేశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఎన్ఆర్‌భవన్‌లో సమావేశం నిర్వహించారు. మాధవరావు చిత్రపటానికి నివాళులర్పించారు. గొర్రెపాటి పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థిగా విద్యార్థి రంగ సమస్యలపై పోరాడారన్నారు. తాను చనిపోతూ తన శరీరాన్ని మెడికల్ విద్యార్థుల ప్రయోగాల కోసం, తన కళ్లను కూడా దానం చేసిన మానవతావాది అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు దేవిక, మనోజ్, నిఖిల్, సాయి కిరణ్, ముక్తశ్రీ, అతిష్, గంగాప్రసాద్, ప్రదీప్, రాహుల్, బస్వరాజు పాల్గొన్నారు.

**రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం**

**బోధన్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటోందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతు సంక్షేమ పథకాలను అంకితభావంతో అమలు చేస్తోందన్నారు. మూతపడ్డ నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించేందుకు ప్రభుత్వం సంకల్పంతో ఉందని, చెరుకు పంట సాగుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. మంజీర తీరం నుంచి ఇసుక అక్రమ రవాణా సాగకుండా చర్యలు తీసుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సాలూర తహసీల్దార్ శశిభూషణ్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆదివారం సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న సంఘ కార్యాలయం నూతన గదులకు శంకుస్థాపన, కొనుగోలు కేంద్రం ఆవరణలో కొత్తగా నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని, పున: నిర్మాణం చేసిన ఐడీసీఎంఎస్ గోదాంను ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రంలో ఆవరణలో పలు ఆలయ అభివృద్ధి నూతన కమిటీ ప్రతినిధులకు నియామక పత్రాలను అందించారు. సాలంపాడ్ క్యాంప్ గ్రామంలో కొత్తగా నిర్మించిన సొసైటీ భవనం, గోదాములను ప్రారంభించారు.

**సాలూరలో క్రికెట్ టోర్నమెంట్..**

సంక్రాంతి పండుగ సందర్భంగా సాలూర సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్ నేతృత్వంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ సీజన్-4ను ఎమ్మెల్యే ప్రారంభించారు. బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అంకు సంధ్య దామోదర్, చీల శంకర్, గిర్దావర్ గంగారెడ్డి, శరత్, అల్లె జనార్దన్, సందీప్ రెడ్డి, బస్వంత్‌రావు, రాజాగౌడ్, మందర్న రవి పాల్గొన్నారు.